క్లుప్తంగా

కళ్ల కలక మందుల పంపిణీ

బేతంచెర్ల: మండల పరిధిలోని ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థుల సౌకర్యార్థం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం కళ్లకలక మందులను ప్రిన్సిపాల్ డాక్టర్ గంగుల నాగరాజుకు అందజేశారు. ఈసందర్భంగా వైద్యుడు రాజేష్ ఆరోగ్య సూత్రాలను విద్యార్థులకు వివరించారు. వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు రామేశ్వర్‌రెడ్డి, శ్రీధర్, సభ్యులు మద్దిలేటిస్వామి, సత్తార్, మాణిక్యం, రాజేష్, జశ్వంత్‌రెడ్డి పాల్గొన్నారు.

సాంకేతికతను ఉపయోగించుకోవాలి

బేతంచెర్ల: రైతులు మారుతున్న కాలనుగునంగా సాంకేతికను ఉపయోగించుకుని పెట్టుబడి వ్యయాన్ని తగ్గించుకోవాలని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నంద్యాల జిల్లా డీఏఓ మోహన్ రావు సూచించారు. గురువారం మండల పరిధిలోని కొలుములపల్లె పంట పొలంలో డోన్ ఏడీఏ అశోక్ వర్దన్ రెడ్డి, బేతంచెర్ల ఏఓ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో కర్నూలు కిసాన్ అగ్రో ప్రొడక్ట్స్, ఫార్మ్ రోబో కంపెనీ అధికారులు మినీ రోబోట్‌ను ట్రిల్ రన్ జరిపారు. మినీ రోబోట్‌తో పొలం దున్నడం మొదలుకొని, కలుపుతీయడం, పంటలకు మందు పిచికారీ చేసే విధానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు నారాయణ, వైఎస్సార్‌సీపీ నాయకులు తిరుమలేశ్వర్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, దివాకర్, ఎద్దులన్న, గోరుమానుకొండ సర్పంచ్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

కోవెలకుంట్ల: స్థానిక మేజర్ గ్రామ పంచాయతీలోని ఐదవ సచివాలయ పరిధిలో ఖాళీగా ఉన్న గ్రామ వలంటీర్ పోస్టు భర్తీకి అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎంపీడీఓ రాధిక తెలిపారు. ఎస్సీ కేటగిరిలో పోస్టు భర్తీకి అర్హత కల్గిన అభ్యర్థులు 5వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.
ప్యాపిలి: వలంటీర్ పోస్టులకు ఆసక్తి ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ ఫజుల్ రహిమాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్యాపిలి పంచాయతీ పరిధిలో నాలుగు, మాధవరంలో రెండు, గుడిపాడులో రెండు పోస్టుల చొప్పున ఖాళీ ఉన్నాయన్నారు. పదో తరగతి ఉత్తీర్ణత సాధించి, 18 నుంచి 35 సంవత్సరాల లోపు వయసు ఉన్నవారు 5 వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 8వ తేదీ స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఇంటర్వ్యూ నిర్వహించి 9 వ తేదీ అభ్యర్థులను ఎంపిక చేస్తామన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

బనగానపల్లె: మండలంలోని బత్తులూరు పాడు ఎంపీపీ పాఠశాలలో గురువారం విద్యార్థులకు శ్రీజయజ్యోతి సిమెంట్ పరిశ్రమ డీజీఎం శివప్రసాద్ నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్, కంపాక్స్‌లు పంపిణీ చేశారు. విద్యాభివృద్ధికి సిమెంట్ పరిశ్రమ తరుపున సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా పూర్తి సహకారం అందిస్తామని ఈ సందర్భంగా డీజీఎం తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ముకుంద రెడ్డి, బనగానపల్లె ఎన్జీవో కాలనీలోని ఎంపీపీ పాఠశాల హెచ్‌ఎం వెంకటేశ్వర్లు, పరిశ్రమ సీనియర్ మేనేజర్ సత్యనారా యణ,విద్యాకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధికి కృషి చేయాలి

బనగానపల్లెరూరల్: దేశాభివృద్ధికి ప్రతి పౌరుడు కృషి చేయాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ విజయకుమారి పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'నామట్టి నా దేశం' కార్యక్రమంలో భాగంగా కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పంచప్రాణ్ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కళాశాల పీడీ విజయకుమారి మాట్లాడుతూ పీఎం నరేంద్ర మోడీ దేశం కోసం త్యాగం చేసిన వీరులను ప్రతిఒక్కరూ స్మరించుకోవాలనే ఉద్దేశంతో పంచప్రాణ్ పేరుతో ప్రతిజ్ఞను విడదల చేశారన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు బడేసాహెబ్, గౌస్‌మొద్దిన్, మహేశ్వరరెడ్డి, సుధాకర్‌రెడ్డి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

స్పందన ఫిర్యాదుపై విచారణ

డోన్ టౌన్ : కాల్‌మనీ కేసులో సాక్షులను కోర్టులో ప్రవేశ పెట్టకుండా ఇతర వ్యక్తులను ప్రవేశ పెట్టి తప్పుదోవ పట్టించారని పట్టణానికి చెందిన వలి ఈ నెల 31న సోమవారం జిల్లా న్యాయస్థానానికి, ఎస్పీకి స్పందన కార్యక్రమంలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం డీఎస్పీ శ్రీనివాసరెడ్డి బాధితులను పిలిపించి విచారణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2015లో కాల్‌మనీ కేసులో విచారణ సమయంలో జరిగిన అవకతవకలపై పూర్తిస్థాయి విచారణ చేసి ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

డోన్ టౌన్ : జగనన్న పౌష్టిక ఆహారంతో తల్లిబిడ్డలకు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ఐసీడీఎస్ సీడీపీఓ శంషాద్‌బేగం, సర్పంచ్ చంద్రశేఖర్‌లు అన్నారు. మండలంలోని వెంకటనాయుని పల్లెలో గురువారం జగనన్న పౌష్టిక ఆహారం పంపిణీలో భాగంగా గ్రామంలోని బాలింతలు, గర్భిణులకు పోషకాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి గ్రామసభ ఏర్పాటు చేశారు. మహిళలు తీసుకోవల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు జానకి రాముడు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

చెంచు గూడెం... వసతులు మెండు!

- ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్ చొరవతో గూడేనికి మంచిరోజులు
- ఇప్పటికే విద్యుత్, తాగునీటి సౌకర్యం ఏర్పాటు
- రూ. 41.50 లక్షలతో రోడ్ల నిర్మాణానికి చర్యలు
- సంతోషం వ్యక్తం చేస్తున్న చెంచులు


చెంచుల ఏర్పాటు చేసుకున్న గుడిసెలు

కొలిమిగుండ్ల: చెంచు గూడెం...ఉన్నా కనీసం మండల ప్రజలకు కూడా తెలియని కుగ్రామం. కనీస వసతులు కరువై గూడేన్ని వదలి వెళ్తున్న పరిస్థితులు. అయితే ఎమ్మెల్యే కటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ప్రత్యేక చొరవతో ఆ గూడేనికి మంచిరోజులు వచ్చాయి. మండల పరిధిలోని బి.ఉప్పులూరు పంచాయితీ మజరా గ్రామమైన చెంచుగూడెం బి.తాడిపత్రికి సమీపంలోని కొండలో ఉంది. దాదాపు 80 ఏళ్ల నుంచి కొండపై 30 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. వ్యవసాయ కూలీ పనులే జీవనాధారం. చిన్నచిన్న గుడెసెలు నిర్మించుకుని కనీస వసుతులు కరువై దుర్భర జీవితాలు గడుపుతున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆమడ దూరం అన్నట్లుగా ఉంది పరిస్థితి. పక్కాగృహాలు లేక కటిక నేలపై జీవనం గడుపుతున్నారు. ఇక వర్షాకాలం పరిస్థితి వర్ణానాతీతం. గుడిసెలు తడిసి రాత్రంతా జాగరణే. ఈగలు, దోమలు, చిమ్మటి చీకటి మధ్య పడరానిపాట్లు పడేవారు. విద్యుత్, తాగునీరు, రోడ్డు వసతి కూడా లేని జీవనం సాగిస్తున్నారు చెంచులు. తాగునీటికి సమీప పొలాల బావులే దిక్కు. ఇక అనారోగ్యం, లేదా కాన్పునొప్పులు వచ్చినప్పుడు వారి తిప్పలు అన్నీఇన్నీ కావు. రోగులను చేతుల్లో కూర్చోపెట్టుకుని 2.కిమీ దూరంలో ఉన్న బితాడిపత్రి వరకు తీసుకెళ్లి అక్కడి నుంచి ఆటోల్లో ఆసుపత్రికి వెళ్లాల్సిన దుస్థితి. రేషన్ కార్డులు, ఆధార్, ఓటు హక్కు కూడా అంతంత మాత్రమే. దీంతో ఇప్పటికే కొన్ని కుటుంబాలు ఇతర ప్రాంతాలకు ఇప్పటికే వలస వెళ్లాయి కూడా. ఈ పరిస్థితులో ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్ పత్ర్యేక చొరువ తీసుకున్నారు. కుగ్రామానికి పూర్తిస్థాయిలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేట్టారు. దీంతో చెంచులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.


ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసిన దృశ్యం


నీరు పట్టుకుంటున్న మహిళలు

చేరువవుతున్న మౌలిక వసతులు...

ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ప్రత్యేక చొరవతో చెంచుగూడేనికి మౌలిక వసుతులు చేరువ అవుతున్నాయి. యుద్ధప్రాతిపదికన బిఉప్పులూరు నుంచి 12 స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్ సౌకర్యం కల్పించడంతో పాటు బోరు వేసి మోటార్ అమర్చి తాగునీటి సమస్యకు పుల్‌స్టాప్ పెట్టారు. తాడిపత్రి మెయిన్ రోడ్డు నుంచి జగన్నాథ బావి వరకు రూ.24.50 లక్షలతో సీసీ రోడ్డు,అక్కడి నుంచి చెంచు గూడెం వరకు రూ.17 లక్షలతో గ్రావెల్ రోడ్డు నిర్మించనున్నారు. మొత్తం 41.50 లక్షల నిధులు డీఎంఎఫ్ కింద మంజూరు చేయించారు. త్వరలోనే పనులు ప్రారంభించి రోడ్డు సమస్యకు పరిష్కారం చూపబోతున్నారు. విద్యుత్, తాగునీటి సౌకర్యం సమకూరడంతో మూడు కుటుంబాలు కొత్తగా వచ్చి చేరాయి. రహదారి సౌకర్యం ఏర్పడితే మరికొన్ని కుటుంబాలు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నాయని చెంచులు తెలిపారు. రోడ్డు నిర్మాణం పూర్తయితే చెంచుల వద్దకే 108 అంబులెన్స్, 104 వాహన సౌకర్యాన్ని కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. జెడ్పీచైర్మన్ చొరవ తీసుకొని అధికారులతో చర్చించి గూడెంలోనే ప్రత్యేకంగా ఆధార్ క్యాంప్ ఏర్పాటు చేయించారు. దీంతో చాలా మంది ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయి. గూడెం అభివృద్ధి చెందుతుండడంతో చెంచులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

చాలా సంతోషంగా ఉంది



అడవిలో ఏ మాత్రం సౌకర్యాలు లేక పోవడంతో చాలా ఇబ్బందులు పడేవాళ్లం. తాగేందుకు నీళ్లు లేక రైతుల పొలాల్లో మోటార్ల వద్ద తెచ్చుకునేవాళ్లం. కొంత మంది ఇతర ప్రాంతాలకు వెళ్లాలని అనుకునేవాళ్లు. ఎన్నో ఏళ్ల తర్వాత అడిగిన వెంటనే కరెంట్, నీళ్ల సౌకర్యం కల్పించారు. ఇంత వరకు మమ్మల్ని ఎవరూ గుర్తిం లేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ సాయాన్ని మరువలేం. ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్‌కు కృతజ్ఞతలు.
– పుల్లయ్య

ఎనిమిది నెలల క్రితం వచ్చాం



వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగు సమీపంలోని కన్యతీర్థంలో ఉండేవాళ్లం. ఇక్కడ నీళ్లు, కరెంట్ వచ్చిందని మావాళ్లు చెప్పడంతో ఎనిమిది నెలల క్రితం వచ్చాం. గూడెంలోనే పటిష్టంగా గుడిసె నిర్మించుకున్నాం. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి చొరువతో అధికారులు వసతులు బాగా కల్పిస్తున్నారు. ఇంకా కొంత మంది వచ్చేందుకు సిద్ధపడుతున్నారు.
– నాగసుబ్బయ్య

పింఛన్ కోసం రాసుకున్నారు



ఇప్పటి వరకు నాకు పింఛన్ రాలేదు. వలంటీర్ వచ్చి అర్హత ఉండడంతో వివరాలు సేకరించి రాసుకొని వెళ్లారు. త్వరలోనే పింఛన్ వస్తుందని చెప్పారు. మూడేళ్ల క్రితం ఇక్కడికి వచ్చాం. సమీపంలో రైతుల పొలాల్లో కూలీ పనులకు పోతుంటాం. ఇక్కడ మాకు ఒక్కక్కటిగా సౌకర్యాలు వస్తున్నాయి. చాలా సంతోషంగా ఉంది. పింఛన్ కూడా వస్తే మా కుటుంబానికి మరో ఆధారం కల్పించినట్లే. ప్రభుత్వానికి కృతజ్ఞతలు.
– కమలమ్మ

నేతన్నలకు జగనన్న కొండంత అండ


సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న చేనేతలు

కోవెలకుంట్ల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం నేతన్నలకు కొండంత అండగా నిలిచిందని వెలగటూరు సర్పంచ్ ఎల్వీ సుధాకర్‌రెడ్డి అన్నారు. గ్రామానికి చెందిన 35 మంది చేనేతలకు వరుసగా ఐదో విడతగా నేతన్న నేస్తం పథకం ద్వారా ఒక్కో కుటుంబానికి రూ. 24వేల నగదు అందింది. ఈ మేరకు గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో లబ్ధిదారులు సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత టీడీపీ సర్కార్ చేనేతల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. రూ. 20 లక్షలతో నాడు– నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాల రూపురేఖలు మారిపోయాయన్నారు. రూ. 20 లక్షలతోహెల్త్ క్లినిక్, మంచినీటి సరఫరాకు రూ. 35 లక్షలతో ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేంద్రనాథరెడ్డి, వెల్ఫేర్ అసిస్టెంట్ లక్ష్మయ్య, డిజిటల్ అసిస్టెంట్ కమాల్ సాహెబ్, వలంటీర్లు పద్మావతి, ప్రసన్న, సునీల్, రాజు, చేనేత లబ్ధిదారులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా సాయం అందజేత

డోన్ టౌన్: మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన బోయ లక్ష్మన్న రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు.ఈ మేరకు వైఎస్సార్ బీమా కింద మంజూరైన తక్షణ సాయం రూ.10వేలను మృతుని భార్య సువర్ణకు గురువారం సచివాలయం సంక్షేమ అధికారి ప్రసాద్ అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు జింక రమేష్, మధు, మోహన్, వరదరాజులు, రంగనాయకులు, అశోక్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పేదల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం


ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎంపీపీ రాజశేఖర్‌రెడ్డి

డోన్ టౌన్ : పేదల అర్థికాభివృద్ధే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యం అని ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి, జెడ్పీటీసీ బద్దల రాజ్‌కుమార్, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ మల్లెంపల్లె రామచంద్రుడు అన్నారు. మండలంలోని చింతలపేట, కొచ్చెర్వు గ్రామాల్లో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుంచి వర్తించిన సంక్షేమ పథకాల బుక్‌లెట్‌లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవ రత్నాల పథకం ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ధి చేకుర్తుందన్నారు. సాంకేతిక లోపాల కారణంగా సంక్షేమ పథకాలు పొందని పేదలు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వాదించాలని కోరారు. కార్యక్రమంలో చింతలపేట, కొచ్చెర్వు సర్పంచ్‌లు సూర్యచంద్రుడు, మంజుల, ఎంపీటీసీ లక్ష్మినారాయణ, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఈఓఆర్డీ వర ప్రసా ద్, ఏఈలు నారాయణ, సతీష్, నాయకులు గంగాధర్ రెడ్డి, కృష్ణారెడ్డి, మధురెడ్డి, వెంకట్రామయ్యశెట్టి, పేరన్న, తోపిరెడ్డిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ముంగిటకే పరిపాలన


సమావేశంలో మాట్లాడుతున్న సప్తశైల రాజేష్

డోన్ : ప్రభుత్వ పరిపాలనను ప్రజల ముంగిటకు తీసుకువచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ బద్దల రాజ్‌కుమార్‌లు అన్నారు. మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి స్వగృహంలో గురువారం వారు మాట్లాడుతూ జూన్ 24వ తేదీ నుంచి జులై 31వ తేదీ వరకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ప్రజల వద్దకే వెళ్లిన సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు ప్రజలకు కావాల్సిన సర్టిఫికెట్‌ల వివరాలు సేకరించారన్నారు. ఈ మేరకు జగనన్న సురక్ష కార్యక్రమాల్లో ప్రజలకు కావాల్సిన ధ్రువీకరణ పత్రాలను ఉచితంగా అందజేశామని చెప్పారు. సాంకేతిక సమస్యలు, సర్టిఫికెట్లు లేకపోవడంతో సంక్షేమ పథకాలు అందని పేదలకు ఈ కార్యక్రమంలో న్యాయం చేశామని వివరించారు. ప్రజలకు కావాల్సిన సర్టిఫికెట్లు స్వగ్రామంలోనే ఉచితంగా అందజేయడంతో ఎంతో మేలు జరిగిందని, ప్రతిఒక్కరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని వారు గుర్తు చేశారు. సమావేశంలో మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ మల్లెంపల్లె రామచంద్రుడు, వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు పోస్టుపసాద్, మున్సిపల్ వైఎస్ చైర్మన్ జాకీర్ హుసేన్, వైస్ ఎంపీపీ ఎర్రిస్వామి, కౌన్సిలర్లు కురుకుంద హరి, మల్లికార్జున రెడ్డి, కోఆప్షన్ మెంబర్ పాతపేట రఫీ పాల్గొన్నారు.

నాడు-నేడు పనులు పూర్తి చేయాలి


ప్రాథమిక పాఠశాలను పరిశీలిస్తున్న లలితకుమారి

కొలిమిగుండ్ల: నాడు–నేడు రెండో విడతలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా మానిటరింగ్ అధికారిణి లలిత కుమారి పేర్కొన్నారు. గురువారం కొలిమిగుండ్లలోని ఎస్సీ ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న పనులను ఆమె పరిశీలించారు. అనంతరం ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓలు రాజయ్య, అబ్దుల్ కలాంతో కలిసి మండల స్థాయి ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతు జిల్లాలో రూ.365 కోట్లతో 978 పాఠశాలల్లో రెండో విడత నాడు–నేడు పథకం కింద పనులు జరుగుతున్నాయన్నారు. 312 పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణం వేగంగా సాగుతున్నాయన్నారు.

నగదు విత్‌డ్రా కష్టాలు

కోవెలకుంట్ల: స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా కోవెలకుంట్ల బ్రాంచ్‌లో కొన్ని రోజుల నుంచి ఖాతాదారులు నగదు కష్టాలు ఎదుర్కొంటున్నారు. అతిపెద్ద బ్యాంకు బ్రాంచ్ అయిన ఎస్‌బీఐలో కోవెలకుంట్ల, సంజామల, ఉయ్యాలవాడ, దొర్నిపాడు మండలాలకు చెందిన 20 వేలకు పైగా ఖాతాదారులుగా ఉన్నారు. బ్యాంకులో నగదు విత్ డ్రా చేసుకునేందుకు గతంలో మూడు కౌంటర్లు ఉండేవి. ఇటీవల వాటిని కుదించి ఒకే ఒక కౌంటర్ ఏర్పాటు చేయడంతో ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి ప్రభుత్వం నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేస్తోంది. దీనికి తోడు వ్యవసాయ, బంగారు ఆభరణాలపై రుణాలు తదితర లావాదేవీలకు ఆయా మండలాల నుంచి ప్రతి రోజు అధిక సంఖ్యలో ఖాతాదారులు బ్యాంకుకు వస్తున్నారు. ఒకే కౌంటర్ ఉండటంతో నగదు విత్‌డ్రాకు గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. బ్యాంకు అధికారులు చర్యలు తీసుకుని గతంలో మాదిరే మూడు కౌంటర్లు ఏర్పాటు చేసి విత్‌డ్రా కష్టాలు తొలగించాలని కోరుతున్నారు.

గ్రామీణాభివృద్ధికి అధిక ప్రాధాన్యత

- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



రూ.1.71 కోట్లతో పూర్తయిన అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లెరూరల్: గ్రామాల అభివృద్ధికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని, ఆ దిశగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. గ్రామీణుల సంక్షేమం, అభివృద్ధికి సమానప్రాధాన్యతనిస్తూ నిధులు విరివిగా మంజూరు చేస్తున్నారని గుర్తు చేశారు. మండలంలోని తిమ్మాపురం గ్రామ పంచాయతీలోని జిల్లెల్ల గ్రామంలో డీఎంఎఫ్, ఎన్ఆర్‌జీఎస్, గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా మంజురైన రూ.1.71 కోట్ల నిధులతో నిర్మించిన సీసీ రోడ్లు తోపాటు రూ.10 లక్షల ఎంపీ నిధులతో కొత్తూరు వాగు ఎడమ ప్రక్కన నిర్మించిన రక్షణ గోడల నిర్మాణాన్ని గురువారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ఈ గ్రామం గత టీడీపీ ప్రభుత్వ హయంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, నీరు చెట్టు పేరుతో తెలుగు తమ్ముళ్లు ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేశారని విమర్శించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయంలో రూ.1.71 కోట్ల నిధులు మంజూరు చేసి, ప్రతి వీధిలో సీసీ రోడ్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామ సమీపంలో ఉన్న వాగులో నిత్యం నీరు ప్రవహిస్తుండడంతో రైతులు, ప్రజలు తీవ్ర అవస్థలుపడేవారని, ఈ వాగుపై రూ.18లక్షలు నిధులతో కల్వర్ట్ ఏర్పాటు చేయడంతో పాటు రూ.10లక్షల ఎంపీ నిధులతో రక్షణ గోడను కూడ ఏర్పాటు చేశామన్నారు. ఇంకా జిల్లెల్ల నుంచి సుబ్బరాయునికొత్తూరు రోడ్డు అభివృద్ధి నిధులు మంజూరు చేస్తామని, పొలాల రస్తాలను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామానికి వచ్చే విద్యార్థి బస్సును నందివర్గం ఉన్నత పాఠశాల వరకు వెళ్లేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం అంగన్‌వాడీ వర్కర్ వరలక్ష్మీ ఆధ్వర్యంలో గర్భిణులు, బాలింతలకు టేక్‌హోమ్ రేషన్ కింద వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను లబ్ధిదారులకు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,ఆయన కుమారుడు కాటసాని ఓబులరెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తనయుడు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ యువనాయకుడు కాటసాని ఓబులరెడ్డి, అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, సర్పంచ్ సుప్రజ, ఎంపీపీ మానసవీణ, ఉపాధ్యక్షురాలు ఎం,లక్ష్మీదేవి, నాయకులు గుండంశేషిరెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, మంగవరపు శంకర్‌రెడ్డి,మంగవరపు శివరామిరెడ్డి, మంగవరపు రామసుబ్బారెడ్డి, రామక్రిష్టారెడ్డి, కరకుల భాస్కర్‌రెడ్డి,అల్లె సురేష్‌రెడ్డి,బాలతిమ్మయ్య,ఎంపీడీఓ శివరామయ్య,ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాయికృష్ణ,పీఆర్ ఏఈ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు


మాట్లాడుతున్న ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి

బేతంచెర్ల: రాజకీయాలు, కులమతాలు, వర్గాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేసిన ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కిందని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి తెలిపారు. మండలంలో గత నెల 1 నుంచి 31 వరకు నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంపై స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మండలంలోని మారుమూల గ్రామాల్లో పద్దెనిమది నెలల కాలంలో 21 సచివాలయాల ద్వారా ఇన్‌కం, క్యాస్ట్, రేషన్, ఆరోగ్య శ్రీ, పొలాల, పెన్షన్, ఫ్యామిలీ, ఓబీసీ, బర్త్, డెత్, లేబర్ సర్టిఫికెట్లతో పాటు వివిధ రకాల సేవలకు సంబంధించి 68, 400 సర్టిఫికెట్లను జారీ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మద్దిలేటి స్వామి ఆలయ చైర్మన్ రామ చంద్రుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు చింతల నాగిరెడ్డి, గూని నాగరాజు, శేఖర్‌రెడ్డి, సలీమ్, శేఖరయ్య, వెంకటేశ్వర్లు, ఎద్దులన్న, నాగరాజు పాల్గొన్నారు.

ఓటరు జాబితా పరిశీలన పూర్తి చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ

ప్యాపిలి: ఓటరు జాబితా పరిశీలన వంద శాతం పూర్తి చేయాలని ఆర్డీఓ వెంకటరెడ్డి ఆదేశించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం బీఎల్‌ఓలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటరు జాబితా వెరిఫకేషన్ ఈ నెల 21 వరకు కొనసాగుతుందని, బీఎల్‌ఓలు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించాలన్నారు. ఓటరు జాబితా పరిశీలనలో అలసత్వం వహిస్తే బీఎల్‌ఓలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రశేఖర్ వర్మ, డిప్యూటీ తహసీల్దార్ మారుతి, ఏఓ మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

సిజేరియన్ ఆపరేషన్ విజయవంతం

కోవెలకుంట్ల: స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో గురువారం ఓ గర్భిణికి నిర్వహించిన సిజేరియన్ ఆపరేషన్ విజయవంతమైంది. మండలంలోని అమడాలకు చెందిన తాటికొండ మాధవి ప్రసవ నొప్పులతో ఆసుపత్రిలో చేరింది. సాధారణ కాన్పు కష్టతరం కావడంతో సిజేరియన్ చేయాల్సి వచ్చింది. ఆసుపత్రి ఇన్‌చార్జ్ డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, గైనకాలజిస్టు మేఘన, మత్తుమందు డాక్టర్ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో సిజేరియన్ చేయగా ఆడబిడ్డకు జన్మనిచ్చింది. కార్యక్రమంలో స్టాఫ్‌నర్సులు ఇందిర, మేరి నిర్మల, ఆపరేషన్ థియేటర్ అసిస్టెంట్లు మంజుల, బాషా పాల్గొన్నారు.

వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ


కిట్లను అందజేస్తున్న దృశ్యం


కిట్లను పంపిణీ చేస్తున్న సర్పంచ్

సంజామల: మండల పరిధిలోని పేరుసోముల గ్రామంలో గురువారం వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జెమిల, సర్పంచ్ అందనం శృతి గర్భిణులు, బాలింతలకు పంపిణీ చేశారు. తల్లిబిడ్డల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం సంపూర్ణ పోషకాహారాన్ని అందజేస్తుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది శ్రీలక్ష్మి, హేమలత తదితరులు పాల్గొన్నారు.
డోన్ : మండల పరిధిలోని మల్యాల అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం బాలింతలు, గర్భిణులకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను సర్పంచ్ రామలక్ష్మమ్మ పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు భాస్కర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.
అవుకు: మండల కేంద్రం అవుకు–3 అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం బాలిలింతలు, గర్భిణులకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను సిబ్బంది పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. 13 గుడ్లు, 2.5 లీటర్ల పాలు, 3కేజీల బియ్యం, 1కేజీ కందిపప్పు, అర లీటర్ నూనె, జొన్నపిండి, రాగిపిండి కిట్లను అందజేశారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం వెంకటేశ్వరమ్మ, ఆయా సునంద తదితరులు పాల్గొన్నారు.
బనగానపల్లెరూరల్: మండలంలోని పసుపల గ్రామ అంగన్‌వాడీ సెంటర్‌లో వర్కర్ రోజారమణి ఆధ్వర్యంలో గురువారం గర్భిణులు, బాలింతలకు బనగానపల్లె మార్కెట్‌యార్డు ఉపాధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి, టంగుటూరు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ సోహెల్‌బాబు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ సంధ్య, పంచాయతీ కార్యదర్శి సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.



మండలంలోని కంపమల్ల గ్రామానికి చెందిన మేక లక్ష్మీదేవి అనారోగ్యంతో బనగానపల్లె మండలం పెద్దరాజుపాలెంలో కూతురు వద్ద ఉంటోంది. స్పందించిన వలంటీర్లు గురుప్రతాప్, ఉసేన్‌బాషా గురువారం అక్కడికి వెళ్లి ఆమెకు ఆగస్టుకు సంబంధించిన పింఛన్ అందజేశారు.
– కోవెలకుంట్ల



ఆకుమల్ల గ్రామానికి చెదిన నూలి సరోజమ్మ అనారోగ్యంతో దాదాపు ఇరవై రోజులుగా నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. విషయం తెలుసుకున్న వలంటీర్ రాజమ్మ గురువారం నంద్యాల ఆసుపత్రికి వెళ్లి సరోజమ్మకు వృద్ధాప్య పింఛన్ సొమ్ము అందజేశారు. వలంటీర్‌కు సరోజమ్మతోపాటు బంధువులు కృతజ్ఞతలు తెలిపారు.
– సంజామల



మండలంలోని హెచ్ కొట్టాల గ్రామానికి చెందిన వృద్ధురాలు జగ్రిపోతుల లక్ష్మమ్మ అనారోగ్యంతో తెలంగాణా రాష్ట్రం గద్వాల జిల్లాలో కూతురి వద్దకు వెళ్లింది. స్పందించిన వలంటీర్ లక్ష్మిదేవి వృద్ధురాలి వద్దకు వెళ్లి పింఛన్ నగదు అందజేశారు. దీంతో వృద్ధురాలితోపాలు కూతరు వలంటీర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.
– బేతంచెర్ల